ప్రజాజ్యోతి
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
వరంగల్
మంగళవారం 13-05-2025 పేజీలు : 6

# పెట్రోల్ బంకుల్లో నిబంధనలు నిల్..

## ఏ ఒక్క బంకులో పనిచేయని గాలి నింపే యంత్రాలు

- ప్లాట్ ఫామ్ కూడా సరిగ్గా ఏర్పాటు చేయని నిర్వాహకులు
- బంకుల్లో జారిపడుతున్న ( బైక్) వినియోగదారులు
- మరుగుదొడ్లకు తాళాలు.. ఒకవేళ తీసి ఉంటే దుర్వాసన
- నిబంధనలు గాలి వదిలేసిన బంకుల నిర్వాహకులు
- ఎన్నడూ కానరాని బంకుల తనిఖీలు నిర్వహించే అధికారులు



పర్వతగిరి, మే 12 (ప్రజాజ్యోతి):
వాహనం లేనిదే కాలు బయటపెట్టలేని రోజులివి. ఇంటింటా ద్విచక్ర, ఇతరత్రా వాహనాలు ఉండటం సర్వసాధారణమైంది. మరి ఆ వాహనాల ఇంధనం కోసం వాహనదారులు తరచూ పెట్రోల్ బంకులకు వెళ్ళొస్తుంటారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో వినియోగదారులకు బంకుల్లో యజమాన్యాలు పలు సౌకర్యాలు కల్పించాలి, కానీ కొన్ని బ్యాంకుల్లో ప్లాట్ ఫాం లు కూడలేవు, వినియోగదారులు బంకులోకి వెళ్ళినప్పుడు బైకులు స్కిడ్ఐ పడిపోతున్నారు. వాటికి అయ్యే ఖర్చును ఇంధనంలో కలిపి చమురు సంస్థలు వాహనదారుల నుంచి వసూలు చేస్తున్న.. నిర్వాహకులు మాత్రం వినియోగదారులకు సరైన సౌకర్యాలు అందించడం లేదు. సంస్థలు డీలర్లను ఈ విషయంపై ప్రశ్నించిన దాఖలాలు లేవు . జిల్లా పౌరసరఫరాల అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో చెల్లించిన సొమ్ముకు తగిన వసతులు వాహనదా రులు పొందలేక పోతున్నారు.



3 లో..

# ప్రాణాలను హరిస్తున్న "బంధన్"

## కడుపు నొప్పితో వస్తే ఖతం చేశారు

-అనుభవం లేని వైద్యులు

-వెలుగు చూస్తున్న "బంధన్" అక్రమాలు -విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు




హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 12, ప్రజాజ్యోతి:
గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ రోగుల మృత్యు ఒడిగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. అర్హత, అనుభవం లేని వైద్యుల ట్రీట్‌మెంట్ చేయడం వల్లే నిండు ప్రాణం కోల్పోయామని బాధితులు వెల్లడిస్తున్నారు. ప్రమాదం నుంచి మనుషులను కాపాడి పునర్జన్మిచ్చే దేవుళ్లుగా వైద్యులను ఆరాధిస్తామనిల కానీ, సదరు ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ల తీరుతో వైద్య వ్యవస్థకు అపఖ్యాతి ఏర్పడుతోంది. గతంలో అపెండిక్స్ ఆపరేషన్‌లో సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో నిర్లక్ష్యం వహించి.. ఓ జర్నలిస్టును జీవితపు చరమాంకం వరకు తీసుకెళ్లారు. నెలల పాటు సదరు పాత్రికేయుడు మంచానికి పరిమితమై.. ఇప్పటికీ 'బంధన్' వైద్యుల నిర్లక్ష్యం వల్ల అనారోగ్యంతో నెట్టుకొస్తున్నాడు. సదరు హాస్పిటల్‌పై ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. తాజా బంధన్ ఆస్పత్రిలో ఓ వ్యక్తి ప్రాణం కోల్పోవడంతో నగరంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.అనుభవం లేకున్నా వైద్యం..బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తమ తండ్రి మహేందర్‌రావు మృతి చెందినట్టు మృతుడి కూతురులు ఆరోపించారు.



మిగతా 4లో...

# చెప్పడం కాదు... పనులు చేసి చూపించడమే నా కర్తవ్యం

2 లో..

- కొంత మంది కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు

-నిరాధరమైన, అసత్య ఆరోపణలు చేస్తున్నారు
-నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసిన జ్ఞానం వస్తలేదు
-నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండాగా ముందుకు వెళ్తున్నా
-నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తా



## ఎప్పుడు పూర్తి చేస్తారో

- సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని గ్రామపంచాయతీ భవనం
- అద్దె గదిలోనే కొనసాగుతున్న వైనం- బిల్లులు రాలేదని పనులు ఆపేశారు
- బిల్లులు వచ్చాక పట్టింపు లేదు
- అధికారులు స్పందించి పనులు పూర్తి చేయిస్తారేమో చూడాలి



**కొడకండ్ల రూరల్, మే 12 (ప్రజాజ్యోతి):**

గిరిజన తండాల్లో కొత్తగా ఏర్పడిన గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణాల పనులు పూర్తి కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.సకాలంలో బిల్లులు అందకపోవడంతో నిర్మాణ పనులు దక్కించుకున్న సర్పంచు లు సతమతమయ్యారు.గత ప్రభుత్వం 500 జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామాలు,తండాలకు గ్రామపంచాయతీ లుగా ఏర్పాటు చేసింది.అన్ని గ్రామాలు అభివృద్ధి చేందలన్నా ఉద్దేశ్యంతో 2018 లో ప్రతి నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పడిన గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనం ఉండాలని ఒక్కోక్క పంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.అప్పోసప్పో చేసి పంచాయతీ భావనలు నిర్మించిన కొందరికి బిల్లులు వచ్చాయి, మిగతా వారికి బిల్లులు రాకపోవడంతో పంచాయతీ బిల్డింగ్ లు అన్ని పెండింగ్ లో పడ్డాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 2024 లో అన్ని నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ లకు నిధులు మంజూరయ్యాయి.జనగామ జిల్లా కోడకండ్ల మండలంలోని బోడోనికుంట తండా గ్రామంలో నిర్మిస్తున్న నూతన పంచాయతీ భవనానికి కూడా నిధులు విడుదలైంది. ఐటీడీఏ కింద 20 లక్షల రూపాయలు తో ఈ బిల్డింగ్ శాంక్షన్ అయిన నేటికీ ఈ భవనం పూర్తి కాలేదు.స్లాప్ లేవల్ వరకు పూర్తి అయినా ఈ భవనానికి సగం బిల్లు వచ్చాయని సమాచారం.కానీ స్లాప్ లెవల్ వరకు ఒకే.... కానీ సైడ్ గోడలు నిర్మించి ఎప్పుడు పూర్తి చేస్తరోనాన్నది సస్పెన్స్ గా మారింది.బోడోనికుంట తండా మూడు తండాల సమూహం తో గ్రామ పంచాయతీ గా ఏర్పాటైంది.జనాభా ఎక్కువగా ఉన్న రెండు గ్రామాల మధ్యలో దుర్గమ్మ గుడి ముందు ప్రాథమిక పాఠశాల పక్కన నిర్మిస్తున్న గ్రామపంచాయతీ నీ తాజా మాజీ సర్పంచ్ బానోతు సోమని నిర్మిస్తున్నారు.అయితే సోమానీ సర్పంచ్ గా ఉన్న సమయంలో పనులు వేగంగా నడిచిన ,తర్వాత మాత్రం కుంటున్న పడిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ ల పాలన మొదలవ్వగానే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోవడం, భవనాన్ని నిర్మిస్తున్న మాజీ సర్పంచ్ లు కూడా మళ్ళీ నూతన పంచాయతీ భవనం వైపు చూడకపోవడం జరుగుతుంది.కానీ సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ వరకు నూతన పంచాయతీ భవనం పూర్తి కాకపోవడంతో అద్దె గదిలోనే కొనసాగుతున్నాయి.ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి ,గ్రామ సభలు నిర్వహించడంలో ఇబ్బందులు అవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు.పక్కగ్రామాల్లో నూతన పంచాయతీ భవనం పూర్తైన పరిపాలన కొనసాగిస్తుంటే బి కే తండా గ్రామ పంచాయతీ భవనం మాత్రం మూలన పడి ఉంది.ఇప్పటికైనా పై స్పందించి అధికారులు ఎక్కడెక్కడ నూతన పంచాయతీ భవనం ప్రారంభించి మధ్యలో ఆపేశారో ఆ భవనాన్ని పూర్తి చేసే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.


## సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తీసేసి త్రీఫేస్ ట్రాన్స్ఫర్ వేయాలి


**పర్వతగిరి, మే 12 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి వెళ్లే రెడ్లవాడ ఫీడర్ కింద ఉన్న సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ చాలా సమస్యగా ఉంది. గతంలో విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని మండల కేంద్రానికి చెందిన రైతు పోకల కొమురయ్య ఆరోపిస్తున్నారు. సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినచో దానికి రీప్లేస్మెంట్ లేదని, ఒకవేళ ఉన్న చాలా రోజుల తర్వాత రైతులకు ఇస్తారు. అలా ఇవ్వడం వలన పంట ఎండిపోయే పరిస్థితి ఉంది. ఇప్పుడున్న విద్యుత్ అధికారులు రైతుల మీద దయ చూపి సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ తీసేసి త్రీ ఫేస్ ట్రాన్స్ఫర్ ఎస్టిమేషన్ వేసి ఇవ్వవలసిందిగా రైతు పోకల కొమురయ్య కోరుతున్నాడు.



# చెప్పడం కాదు... పనులు చేసి చూపించడమే నా కర్తవ్యం

-కొంత మంది కావాలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు
-నిరాధరమైన, అసత్య ఆరోపణలు చేస్తున్నారు
-నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసిన జ్ఞానం వస్తలేదు
-ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసినా వెనకడుగు వేసేది లేదు
-నియోజకవర్గ అభివృద్దే ఏకైక ఎజెండాగా ముందుకు వెళ్తున్నా
-నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తా





**స్టేషన్ ఘనపూర్, మే 12 ( ప్రజాజ్యోతి ) :-**

రూ.800 కోట్లు కాదు 8పైసలు కూడా తేలేదు అంటున్న వారు నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న 100 పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాలు చూసి అయినా బుద్ధి తెచ్చుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం అవుతున్న బంజారా భవన్, 100పడకల అస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి శంకుస్థాపన శిలాఫలకాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు 77కోట్లతో పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 20 తండాలకు 38 కిలోమీటర్ల మేర బీటి వేయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 17వేల ఓట్ల జనాభా ఉన్న ఉన్న గిరిజనులకు నియోజకవర్గ కేంద్రంలో బంజారా భవన్ ఉండాలని 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. నియోజకవర్గంలో నూతన గ్రామ పంచాయతీలు అయిన 8గిరిజన తండాలకు రూ.1కోటి 6 0లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో 63లక్షలతో ఎస్టీ హాస్టల్ భవన నిర్మాణ పనులు చేసుకున్నామని త్వరలోనే ప్రారంభించుకొనున్నట్లు తెలిపారు. బంజారా భవన్ వద్ద లేవలింగ్, డైనింగ్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. తండాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని వివరించారు.అతి త్వరలోనే స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.70 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు, వాటికీ వీలైనంత మంజూరు తీసుకువచ్చి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 26కోట్లతో డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, 100పడకల అస్పత్రి నిర్మాణం డిగ్రీ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వంటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయిన కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని కానీ అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. ఎవరెన్ని అసత్య ఆరోపణలు చేసిన వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా ముందుకు వెళ్తున్నానని, నియోజకవర్గ ప్రజలు సంగర్వాంగ తల ఎత్తుకునేలా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

-సుశిక్షితులైన ఉపాధ్యాయులు-కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన
-విద్యార్థులకు అత్యధిక మార్కులు-ఎస్ఎస్ఎస్సి పరీక్షల్లో జిల్లా టాపర్ కు సన్మానం
-మర్రి రక్షిత ను సన్మానించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

**రాయపర్తి మే 12 ప్రజా జ్యోతిః**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి వార్షిక పరీక్షలలో వరంగల్ జిల్లా లోనే అత్యధిక మార్కులు 562/600 సాధించి న విద్యార్థినినీ నియోజకవర్గ స్థాయిలో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్ ఏ మాట్లాడుతూ వరంగల్ జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ పాఠశాలల్లో 562/600 అత్యధిక మార్కులు సాధించినటువంటి జడ్పీ హెచ్ ఎస్.రాయపర్తి మందలం రాయపర్తి జిల్లా.వరంగల్ పాఠశాల విద్యార్థినిమర్రి రక్షిత కు నియోజకవర్గ స్థాయిలో కొడకండ్ల మండలంలో సోమవారం జరిగినటువంటి 550 పైగా మార్కులు సాధించినటువంటి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించి జిల్లా టాపర్గా పేరు సంపాదించుకోవాలని ఆమె కోరారు.ఇట్టి సన్మానాన్ని మర్రి రక్షిత జడ్పీహెచ్ఎస్ పాఠశాల రాయపర్తి విద్యార్థికి దక్కినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు డిసిఇబి. సెక్రెటరీ గారే కృష్ణమూర్తి హాజరై విద్యార్థిని అభినందించినారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించుటకు జీవితంలో ఉన్నత స్థాయిని ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య ను అభ్యసించి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారూ విద్యను అభ్యసించిన పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయు లకు మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డిసిఇబి కార్యదర్శి గారి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నాయకులు కోటి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకుల్లో నిబంధనలు నిల్..

## ఏ ఒక్క బంకులో పనిచేయని గాలి నింపే యంత్రాలు

- ప్లాట్ ఫామ్ కూడా సరిగ్గా ఏర్పాటు చేయని నిర్వాహకులు- బంకుల్లో జారిపడుతున్న ( బైక్) వినియోగదారులు
- ఎన్నడూ కానరాని బంకుల తనిఖీలు నిర్వహించే అధికారులు



**పర్వతగిరి, మే 12 (ప్రజాజ్యోతి):**
వాహనం లేనిదే కాలు బయటపెట్టలేని రోజులివి. ఇంటింటా ద్విచక్ర, ఇతరత్రా వాహనాలు ఉండటం సర్వసాధారణమైంది. మరి ఆ వాహనాల ఇంధనం కోసం వాహనదారులు తరచూ పెట్రోల్ బంకులకు వెళ్ళొస్తుంటారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో వినియోగదారులకు బంకుల్లో యజమాన్యాలు పలు సౌకర్యాలు కల్పించాలి, కానీ కొన్ని బ్యాంకుల్లో ప్లాట్ ఫాం లు కూడలేవు, వినియోగదారులు బంకులోకి వెళ్ళినప్పుడు బైకులు స్కిడ్అ పడిపోతున్నారు. వాటికి అయ్యే ఖర్చును ఇంధనంలో కలిపి చమురు సంస్థలు వాహనదారుల నుంచి వసూలు చేస్తున్న. నిర్వాహకులు మాత్రం వినియోగదారులకు సరైన సౌకర్యాలు అందించడం లేదు. సంస్థలు డీలర్లను ఈ విషయంపై ప్రశ్నించిన దాఖలాలు లేవు . జిల్లా పౌరసరఫరాల అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో చెల్లించిన సొమ్ముకు తగిన వసతులు వాహనదారులు పొందలేక పోతున్నారు.



**తనిఖీలు చేయని అధికారులు..**
మండల పరిధిలో మొత్తం 5 పెట్రోల్ బంకులు ఉండగా అందులో మూడు పెట్రోల్ బంకులు పర్వతగిరి లోనే ఉండగా, అన్నారం గ్రామ పరిధిలో రెండు బంకులు ఉన్నాయి. ప్రతి పెట్రోల్ బంకులో వినియోగదారుల కోసం టాయిలెట్స్, గాలి నింపే యంత్రాలు, త్రాగునీరు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇందుకోసం వినియోగదారుల నుంచి ప్రతి లీటర్ పై కొంత రుసుము వసూలు చేస్తారు. కానీ బంకుల్లో గాలి నింపే యంత్రాలు అలంకారప్రాయంగా మారాయి. టాయిలెట్స్ అధ్వానంగా ఉన్నాయి. తాగునీటి వసతి కూడా అందుబాటులో ఉంచడం లేదు. పర్యవేక్షించాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**కనిపించని ప్రథమ చికిత్స పెట్టెలు..**
బంకుల్లో ప్రథమ చికిత్స పెట్టెలను ఏర్పాటు చేసి వాహనదారులు వినియోగించుకునేలా అందుబాటులో ఉంచాలి. కానీ ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవు. అలాగే ఫిర్యాదుల పెట్టెలు, పుస్తకాలు ఉండాలి. చమురు సంస్థల, పౌరసరఫరాల అధికారుల హోదా, ఫోన్ నెంబర్లు ప్రచురించాలి. డీజిల్,పెట్రోల్ నాణ్యతను తెలుసుకునేందుకు పరీక్షా ఫిల్టర్ కాగితాలను, సంస్థ యజమాని స్టాక్ వివరాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలి. కానీ ఏ బంకుల్లో కనబడడం లేదు. సంబంధిత శాఖ అధికారులు నామమాత్రంగా బంకుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

**సౌకర్యాలు కల్పించడం లేదు..**
పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు ఏవి కల్పించడం లేదు. టాయిలెట్స్, తాగునీరు, గాలి నింపే యంత్రాలు అందుబాటులో ఉంచడం లేదు. అధికారులు పర్యవేక్షించి వినియోగదారుల కోసం పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి.



ఎండీ గౌస్ పాషా

# పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్టు సన్మానం

## ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించటం సాంఘిక బాధ్యత : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించి మార్గదర్శనం చేయడమే మా లక్ష్యం : ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**జనగామ (కొడకండ్ల) మే 12 (ప్రజాజ్యోతి) :**
పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 140 మంది విద్యార్థులను హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలు, ట్రోఫీలు, నగదు పురస్కారాలు అందజేశారు. 2024%-%25 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ వేడుకకు ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారై మాట్లాడుతూ పల్లెల్లో చదువుతున్నా, పట్టుదలతో చదువుకుంటూ ఉన్నత ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను సత్కరించడం అనేది ఒక సాంఘిక బాధ్యత అని ఇలాంటి కార్యక్రమాల వల్ల చదువులోనే కాక, జీవితంలో విజయం సాధించాలనే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుందని అన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆదర్శ కార్యక్రమాలు విస్తరించాలని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది మానవ జీవితంలో మార్పును తీసుకురాగల సాధనమని, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు లేకపోయినా, వారు చూపించే పట్టుదల ఎంతో ఆశాజనకంగా ఉంటుందని అన్నారు. అటువంటి విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు మార్గదర్శనం



చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మెరుగైన విద్యా అవకాశాలు, ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, ట్రోఫీలు, నగదు బహుమతులు అందించారు. ఈవెంట్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. కొందరు తల్లిదండ్రులు కన్నీళ్లతో తమ పిల్లల విజయాన్ని చూసి ముచ్చటపడ్డారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ విద్యార్థులు కార్యక్రమానికి హాజరై, వారికి అభినందనలు తెలిపారు. పరిసర గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక పెద్ద వేదికగా నిలిచింది. ముఖ్యంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థుల పేర్లను స్టేజిపై ప్రకటించి, అందరినీ అలరించారు. విద్యార్థుల విజయ గాథలు విన్న ప్రేక్షకులు చప్పట్లతో వారిని గౌరవించారు. ట్రస్ట్ వాలంటీర్లు సమాజంలో విద్యాభివృద్ధికి తమ భాగస్వామ్యాన్ని తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాల పట్ల తమ కట్టుబాటును తెలియజేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

## - చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మే 12,**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్సను అందించాల ని ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తదితర విషయాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎమ్మెల్యేకు వివరించారు. ఆసుపత్రిలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటో రైట్ అప్: ఎల్లమ్మ తల్లికి బోనాలతో బయలుదేరిన గ్రామస్తులు మహిళలు

## చల్లగా చూడాలని ఎల్లమ్మకు భోనాలు

**భీమదేవరపల్లి మే 12 ప్రజా జ్యోతి....** చల్లంగా చూడాలని ఎల్లమ్మ తల్లికి మండల ప్రజలు ఘనంగా భోనాలు నిర్వహించారు.మండలంలోని కొత్తకొండ, చంటయ్యపల్లి ,ముల్కనూర్ ,కొప్పూర్, తదితర గ్రామాలలోప్రజలు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. కొత్తకొండ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో, గౌడ కులస్తుల రేణుకా ఎల్లమ్మ దేవతలకు సోమవారం ఘనంగా భోనాలను చేశారు. గత రెండు రోజులుగా ఎల్లమ్మ దేవతకు పండుగను నిర్వహిస్తూ ఆయా కులస్తుల మహిళలు అందరూ భోనాలతో ఆలయం వద్దకు వచ్చి అమ్మవారికి ఓడి బియ్యం పోశారు. అనంతరం ఆలయం వద్ద బైండ్ల వారు ,చంటయ్యపల్లి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. అమ్మవారి కథాపురాణాన్ని చెప్పారు. అనంతరం మేక పిల్లలను గావు పట్టి ఆలయంపై, ఆయా కులస్తుల ఇండ్లపై సరుగు వేశారు. ఈ ఉత్సవాలకు బంధువులు, ఆడపడుచుల రాకతో గ్రామాలన్నీ కలకల లాడినాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,గౌడ సంఘం నాయకులు ,గ్రామ ప్రజలు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 12 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను, సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర లో నిర్మాణంలో ఉన్న లేబర్ ఆఫీస్, చీటకోడూరులో జరుగుతున్న ఇంట్రా పైప్లైన్ పనులను సోమవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు. %అ%ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులన్నీ నిర్దేశిత గడువు లోగ పూర్తి అవ్వాలని త్వరగా అందుబాటులోకి తీసుకరావాలని, పనులన్నీ నాణ్యతతో జరగాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డి.ఈ రాజ్ కుమార్, ఏ.ఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మండల నూతన అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్‌కు ఘనంగా సన్మానం

**టేకుమట్ల మే 12 ప్రజాజ్యోతి న్యూస్:** మండలకేంద్రంలో నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నామసాని రమేష్ ను మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న స్థానిక ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయడానికి అందరు సహకారంతో కష్టపడి పనిచేస్తానని అందరి సహాయ సహకరాలు నామీద ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ రావు,సీనియర్ నాయకులు కూర సురేందర్



రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, బూత్ అధ్యక్షులు శ్రీపతి శివ,మండల నాయకులు దూస రాజయ్య,మల్లేష్, అజయ్,సతీష్,మధు, మహేందర్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను హరిస్తున్న “బంధన్ “

**-కడుపు నొప్పితో వస్తే ఖతం చేశారు-అనుభవం లేని వైద్యులు**

**-వెలుగు చూస్తున్న “బంధన్” అక్రమాలు -విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 12, ప్రజాజ్యోతి:** గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ రోగుల మృత్యు ఒడిగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. అర్హత, అనుభవం లేని వైద్యుల ట్రీట్‌మెంట్ చేయడం వల్లే నిండు ప్రాణం కోల్పోయామని బాధితులు వెల్లడిస్తున్నారు. ప్రమాదం నుంచి మనుషులను కాపాడి పునర్జన్మిచ్చే దేవుళ్లుగా వైద్యులను ఆరాధిస్తామనిల కానీ, సదరు ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్ల తీరుతో వైద్య వ్యవస్థకు అపఖ్యాతి ఏర్పడుతోంది. గతంలో అపెండిక్స్ ఆపరేషన్‌లో సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో నిర్లక్ష్యం వహించి.. ఓ జర్నలిస్టును జీవితపు చరమాంకం వరకు తీసుకెళ్లారు. నెలల పాటు సదరు పాత్రికేయుడు మంచానికి పరిమితమై.. ఇప్పటికీ ‘బంధన్’ వైద్యుల నిర్లక్ష్యం వల్ల అనారోగ్యంతో నెట్టుకొస్తున్నాడు. సదరు హాస్పిటల్‌పై ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. తాజా బంధన్ ఆస్పత్రిలో ఓ వ్యక్తి ప్రాణం కోల్పోవడంతో నగరంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. **అనుభవం లేకున్నా వైద్యం..**బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తమ తండ్రి మహేందర్‌రావు మృతి చెందినట్టు మృతుడి కూతురులు ఆరోపించారు. సోమవారం హాస్పిటల్ ఎదుట తమకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబీకుల వివరాల ప్రకారం.. వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మహేందర్‌రావు అనే వ్యక్తి ఆదివారం కడుపు నొప్పితో.. హన్మకొండలోని బంధన్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. అక్కడ పలు రకాల పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. సోమవారం ఉదయం మహేందర్‌రావు మృతి చెందారని ఆస్పత్రి వారు తెలపడంతో కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. **నిపుణులు లేకున్నా హంగు ఆర్భాటాలతో ట్రీట్‌మెంట్..**తన తండ్రికి బంధన్ హాస్పిటల్‌లో బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తన తండ్రి మృత్యు ఒడిలోకి వెళ్లాడని ఆరోపించారు. నిపుణులైన అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా ట్రీట్‌మెంట్ ఎలా చేశారని ప్రశ్నించగా, కేసు కాంప్లికేట్ అయిందని అయినా వైద్యం సరిగ్గానే చేశామని వైద్యులు పేర్కొన్నారని వెల్లడించారు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి బంధన్ హాస్పిటల్ యాజమాన్యం మృతుడి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కు కోల్పోయి ఉన్న ముగ్గురు కూతురులతో చర్చలు చేసినట్టు తెలుస్తోంది. ఇందుకు పలువురు మధ్యవర్తిత్వం చేసి మృతుడి కుటుంబ సభ్యులకు తూతూ మంత్రంగా నష్టపరిహారం చెల్లించినట్టు సమాచారం. **గతంలో ‘బంధన్’పై ఫిర్యాదులు:**గతంలో బంధన్ హాస్పిటల్‌లో వైద్యం వికటించిన వారు వైద్యాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. ఆఫీసర్లు గత కంప్లయింట్స్ ఆధారంగా చర్యలు తీసుకొని ఉండుంటే మరో ప్రాణం పోయేది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కోరుతున్నారు. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న బంధన్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తమది ప్రజా ప్రభుత్వం అని పేర్కొంటున్న ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులో ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ.. రూ. వేలు, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ.. రోగుల ప్రాణాలను మాత్రం గాలిలో దీపంలానే చూస్తూ.. కనీసంగా స్పందించని ‘బంధన్’ ఆస్పత్రిపైన చర్యలు తీసుకోవాలని బాధితులు, నగరవాసులు రిక్వెస్టు చేస్తున్నారు. ‘బంధన్’ వెనక ఎవరి అండదండలున్నా పట్టించుకోకుండా సర్కారు మానవతాకోణంలో స్పందించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హాస్పిటల్‌పై తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.**విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు:**బంధన్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ తండ్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా వైద్యాధికారి బృందం హాస్పిటల్ కి వెళ్లి విచారణ చేపట్టింది.





# రహదారిపై మురుగునీరు

**- దుర్వాసనతో అనారోగ్యాలు - పట్టించుకోని అధికారులు**

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**వెంకటాపురం,మే12 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెంలో మురుగునీటి సమస్య తీవ్రమవుతోంది.నిత్యం వందలాది మంది వ్యవసాయ పనులకు రాకపోకలు సాగించే ఈ మార్గంపై మురుగునీరు చేరి ఉండడంతో పాదచారులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం వృధా నీరు ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది.పగలు దుర్వాసన,రాత్రి దోమల బెడదతో ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొందని,మురుగు వాసన పీల్చడంవల్ల పిల్లలు,పెద్దలు అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి శివారుగా ఉన్న ఈ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం,రహదారులు అధ్వానంగా ఉండడంతో ఇళ్లలోని నీరంతా లోతట్టుగా ఉన్న ఈ ప్రాంతానికి చేరుకుంటోంది.వర్షాకాలంతో పాటు ఎండాకాలంలో కూడా ఇక్కడ పరిస్థితి దయనీయంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ మార్గం వెంట విద్యుత్ స్తంభాలు కూడ ఏర్పాటు చేయలేదని,ఎక్కడో దూరంగా ఉన్న విద్యుత్ స్తంభాలనుండి కరెంటు మీటర్లకు కనెక్షన్లు ఇచ్చారని అక్కడి ప్రజలు తెలిపారు.గాలి దుమారం వచ్చినప్పుడల్లా విద్యుత్ వైర్లు ఎక్కడ ఇళ్లపై పడతాయోనని భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి మా కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి,రహదారిపై మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి సంపత్ గౌడ్



**టేకుమట్ల మే12 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో దాసరి రమ తిరుపతి దంపతుల ఏకైక పుత్రుడు ప్రశాంత్ వెడ్స్ కీర్తన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ఎంపి %ఛ% పిఎంపి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్.ఈ కార్యక్రమంలో గొల్లెపెల్లి సంతోష్ గౌడ్,సుంకరపెల్లి భాస్కర్,వజ్జపెల్లి రవీందర్రావు,పెంట రంజిత్ దేవేందర్,వడ్నాల మహేందర్,అంబుల కుమార్,మహేందర్ తదితరులు పాలుగోన్నారు.

# మామిడి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం దేవాలయానికి జనరేటర్ బహుకరణ

**శాయంపేట మే 12 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయానికి శాయంపేట గ్రామానికి చెందిన క్రీస్తుశేషులు మామిడి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు మామిడి ప్రమోద్ త్రిశూల్ సాయి కృష్ణలు కలిసి 35 వేల రూపాయల విలువ కలిగిన జనరేటర్ ను సోమవారం దేవాలయ చైర్మన్ సామల బిక్షపతికి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్య లు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో దాసరి వేణు కల్పన పాల్గొన్నారు.



# రాజీవ్ యువవికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

**- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్**



**వెంకటాపురం,మే12 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులను సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బిజెపి వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.సిబిల్స్కోర్నిబంధనవెరే ఎత్తువేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టి,బిసి,మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5 లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించిందని,దరఖాస్తులు స్వీకరణ పూర్తి అయిన తర్వాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టి కొట్టడమే అవుతుందని విమర్శించారు. కనీసం 10 లక్షల వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించాలని అన్నారు.ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది నిరుద్యోగులకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదని అన్నారు.తక్షణమే రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 14న గ్రేటర్ వరంగల్ కు విదేశీ సుందరీమణుల రాక

**-వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శన- పకడ్బందీగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు.**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 12, ప్రజా జ్యోతిః**

హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు.14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలు అందజేసిన ఎన్ ఆర్ ఐ దంపతులు




**గణపురం ప్రజాజ్యోతి మే 12:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు అమెరికా కాలిఫోర్నియాలో నివాసముంటున్న అట్లూరి తులసి పునీత్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. అట్లూరి తులసి తల్లిదండ్రులు అట్లూరి ఉదయలక్ష్మి జగన్ మోహన్ రావు దంపతులు. సోమవారం పర్వదినం సందర్భంగా తులసి పునీత్ దంపతుల పేరున అభిషేకం నిర్వహించారు. అనంతరం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన తులసి, పునీత్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,మే 12. ప్రజాజ్యోతిః** పొలంపల్లి ములుగుపల్లి ఫీడర్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.11 కేవి లైన్లో కంట్రోల్ హెవీ స్విచ్చులు అమర్చడం వల్ల అంతరాయం కలుగుతుందని అన్నారు. ఫీడర్ల పరిధిలోని గ్రామాలు ములుగుపల్లి దుంపిల్లపల్లి పోలారం ఉట్లపల్లి మహబూబ్ పల్లి స్తంభంపల్లి వజినపల్లి కొనంపేట పోలంపల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ అధికారులు కోరారు.

# గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్



**భీమదేవరపల్లి మే 12 ప్రజా జ్యోతి....**

గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ వ్యక్తి నీ అరెస్ట్ చేసినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం ఆదివారం సాయంత్రం ముల్కనూర్ గ్రామ శివారులో నరతహరి తండా కి వెళ్ళే దారిలో ఒక వ్యక్తి గంజాయి కలిగి ఉన్నాడని నమ్మదాగిన సమాచారం మేరకు, పోలీసులు ప్రదేశానికి వెళ్ళగా, అక్కడ ఉన్న వ్యక్తి పోలీస్ వారిని చూసి పారి పోవుటకు ప్రయత్నం చేయగా, వెంటనే పోలీస్ వారు అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా, మాడుగుల ప్రజ్వల్ , లడ్డు 19 , ముల్కనూర్ గ్రామానికి చెందిన కోటగడ్డ, వ్యక్తిగా గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. తాను ఒక సంవత్సరం క్రితం నుండి గంజాయి అలవాటు పడిన పద్ధతులు తెలిపాడు. గంజాయి అవసరం అయినప్పుడు హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పంజాల సిద్ధార్థ, వయస్సు: 21 అనునతని వద్ద నుండి కొనుక్కొని వచ్చి సేవించే వాడినని తెలిపారు. నిందితుడిని కోర్టు లో ప్రవేశ పెట్టి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.


# కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ దంపతుల పూజలు



**గణపురం ప్రజాజ్యోతి మే 12:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వైశాఖమాస వ్యాస మాస పౌర్ణమి సోమవారం పర్వదిన సందర్భంగా వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి, నందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు. అనంతరం గోశాలకు గోమాతను అప్పగించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి మే 12:**గణపురం మండలంలోని కొండంపల్లి గ్రామానికి చెందిన మాదాసు వినోద సదయ్య గార్ల ద్వితీయ పుత్రుడు కుమారస్వామి వెడ్స్ హర్షిని వివాహ వేడుకలకు సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొండం బాల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి కొండం రవీందర్ రెడ్డి పోషణ మహేష్ దాసరి శ్రీకాంత్ సుంకరి రజనీకర్ రెడ్డి సులుగూరి రమణారెడ్డి సుంకరి రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణముఖ ఆంజనేయునికి పౌర్ణమి ప్రత్యేక పూజలు

**భారీగా తరలివచ్చిన హనుమాన్ మాలాధారణ భక్తులు**

**మహా అన్నదానం సత్యనారాయణ స్వామి వ్రతాలు**

**గణపురం ప్రజాజ్యోతి మే12:**
గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో నేత్రపర్వంగా వైశాఖమాస వ్యాస మాస పౌర్ణమి సోమవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు సత్యనారాయణ వ్రతం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులువేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా దుగ్యాల ఆగమరావు అమృతమ్మ దుగ్యాల నారాయణరావు స్వరూప దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ భక్తులు భజనలు నిర్వహించారు. అనంతరం స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల్లో దివంగత రంగు చంద్రశేఖరం కుటుంబ



సభ్యులు రంగు స్వరూప సత్యనారాయణ, రంగు శివశంకర్ లావణ్య రంగు శైలజ విశ్వేశ్వర్ గుమ్మడవెల్లి రవిశంకర్ ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

# ఊరుగొండ శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో రెండవ రోజు పూజలు

**దామెర, మే 12 (ప్రజాజ్యోతి)::**
శ్రీ లక్ష్మి నరసింహస్వామి శిఖర జీర్ణోద్ధారణ సహిత సుదర్శన శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సోమవారం పూజలు నిర్వహించారు. వందల సంవత్సరాల క్రితం స్వయంభు నృసింహగిరి కలిగినటువంటి గొప్ప చారిత్రాత్మక పురాణ ప్రాశస్త్యం కలిగిన ఊరుగొండ గ్రామములోని పర్వత గుహలో వెలసి గ్రామంలోని ఆలయంలో కొలువు దీరిన భక్తుల కొంగు బంగారమై కోరిన కోరికలు నెరవేర్చే స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో రెండవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం,



నాంది, పంచ గవ్య ప్రాశనం, ఋత్వగ్వరణం, వాస్తు పర్యగ్ని కరణం యాగశాల ప్రవేశం, దేవతాహ్వానం, అగ్ని ప్రతిష్ఠా, నవగ్రహ యోగిని వాస్తు క్షేత్ర పాలక వాసు దేవ మండల దేవతాహ్వానం, ప్రధాన కలశ స్థాపన జరిపించారు. సాయంత్రం పంచగవ్య పంచామృత పంచపల్లవి సహిత జలాధివాసము, హారతి మంత్రం పుష్పము, తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. దేవాలయ ప్రధాన అర్చకులు తూపురాని శ్రీనివాసాచార్యులు, వినయ్ కుమారాచార్యులు వేద మంత్రాల నడుమ పూజలు నిర్వహించారు.

# గ్రీవెన్స్ డేబాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్**

**- అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎస్పీ.**



**జగిత్యాల, మే12,(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా,సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారిసమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

**జగిత్యాల, మే12,ప్రజాజ్యోతి:**
మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైల్ శిక్షను విధించారు వివరాల్లోకి వెళ్తే కొండారెడ్డి పాలెం ,ఆంధ్రప్రదేశ్ కి చెందిన మాచానూరు కొండయ్య 22 సంవత్సరాల అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడుపుతుండగా జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ గారు సంబంధిత వ్యక్తి పై కేసు నమోదుచేసి కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి శ్రీ కరుణాకర్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్టేట్ కొండయ్య కు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్.ఐ సూచించారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

**మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి**

**సిఐటియు చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్**

**చెన్నారావుపేట మే12( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు (సెంట్రల్ ఆఫ్ ఇండియాన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ పోరాడి



సాధించుకున్న కార్మిక చట్టాలను ,మోడీ పాలనలో పోరాడుతూ కాపాడుకోవలసిన గత్యంతరం ఏర్పడిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు. లేబర్ కొడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడానికి హక్కులు కఠినతరం అవుతాయన్నారు. ఎనిమిది గంటల పని దినం పోయి 12 గంటల పని దినం వస్తుందని, కార్మికుల హక్కులు కాలరాయపబడి దుర్భర పరిస్థితులలోకి నెట్టబడతారన్నారు. కాబట్టి లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, వ్యవసా య ,ఉపాధి కూలీలు కార్మిక సంఘాల ఆద్వర్యంలో జరుగుతున్న మే 20 సార్వత్రిక సమ్మెలో సిఐటియు కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, జిపి కార్మికులు , కార్మికులందరూ సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిపి జిల్లా కార్యదర్శి అబ్బా దాసి అశోక్ దూడయ్య , రాజు , రవి తిరుపతి, సాయి చందు ,ఎండి పాషా ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట దగ్ధం



**శాయంపేట మే 12 ప్రజా జ్యోతి:**
: మొక్కజొన్న పంట దగ్ధం మైన సంఘటన పత్తిపాక గ్రామంలో చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన రైతు అన్నెబోయిన రఘుపతి మూడు ఎకరాల భూమిలో మొక్కజొన్న పంట సాగు చేసి కోత కోసి కుప్పకూర్చాడు, మిషన్ సహాయంతో మొక్కజొన్నను పట్టి అమ్ముదాం అనుకున్న రైతుకు ఇంతలో పంట అగ్నికి ఆహుతి కావడంతో కన్నీరు పెట్టుకున్నాడు, మా పక్క భూమి రైతులు పెద్దిరెడ్డి హంస రెడ్డి,రాజిరెడ్డి,బుచ్చిరెడ్డి,సాంబరెడ్డి, వీరు నలుగురు వారి భూమిలో ఉన్న గడ్డిని తగలబెట్టి ఆర్పకపోవడంతో ఆ యొక్క మంటలు మా భూమి వద్ద వరకు వచ్చి నేను కుప్పకు పోసుకున్న మొక్కజొన్నంత కాలిపోయిందని రైతు వివరించారు.నాకు రెండు లక్షల 50 వేల వరకు నష్టం వాటిల్లందని ఆ నలుగురు నష్టపరిహారం కట్టించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# పీజీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం

**కోరుట్ల మే 12 ప్రజాజ్యోతి ప్రతినిధి:**శాతవాహన యూనివర్సిటీ సోమవారం విడుదల చేసిన పీజీ మొదటి మరియు మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.నసీమా భాను ఎం కామ్ సి ఎ మూడవ సెమిస్టర్ లో 7.74 జీపీఎ ,చింతకింది చందన 7.73 జి పి ఏ ,తోడేటి రచన ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మూడవ సెమిస్టర్ లో 7.05 జీపీఎ ,మండపల్లి ఉమారాణి 7.03 జీపీఎ ,హజ్రా ఫిర్దౌస్ ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మొదటి సెమిస్టర్ లో 7.82 జిపిఎ, వేముల రచన 7.62 జిపిఎ, ఎం కామ్ కంప్యూటర్స్ మొదటి సెమిస్టర్ లో మాలెపు మౌనిక 6.74 జిపిఎ, బండి కావ్య శ్రీ 6.72 జిపిఎ సాధించి యూనివర్సిటీలోనే అగ్రస్థానంలో నిలిచారు.